## ఐనవోలు హుండీ లెక్కింపు..

ఐనవోలు, సెప్టెంబర్ 30 : ఐనలోలు మల్లికార్జునస్వామి శనివారం హుండీ లెక్కించారు. హుండీ, టిక్కెట్ల ద్వారా రూ. 26 లక్షల 38 వేల 137 సమకూరినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. 50 రోజులకు గాను 18 హుండీలను తెరిచి లెక్కించగా రూ.3 లక్షల 72 వేల, 263, టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ.22 లక్షల 65 వేల 874 సమకూరినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఎండోమెంట్ నుంచి సంజీవరెడ్డి, ఏఎస్సై సత్యనారాయణ, లక్ష్మీవెంకటేశ్వర సేవ సమితి మహబూబాబాద్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే



నృత్యం చేస్తున్న విద్యార్థులు

హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 : ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ గోపాల్ అన్నారు. హసన్‌పర్తిలోని ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ బీ సునీత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాధికారి ఏ గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హసన్‌పర్తిలో జూనియర్ కళాశాల ప్రారంభించిన నాటి నుంచి కళాశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నట్లు గుర్తుజేశారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు మంచి విద్యను అదిస్తున్నట్లు చెప్పారు. వారిని అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం ఈ వేడకల్లో విద్యార్థులు చేసిన సాంకృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ కోశాధికారి చకిలం రాజేశ్వర్‌రావు, జడ్పీ బాయ్స్, గర్ల్స్ పాఠశాలల హెచ్‌ఎంలు విజయలక్ష్మి, పద్మ, కళాశాల అధ్యపకులు కుమార్, చాంప్లా, కొంరారెడ్డి, సదానందం, రఘురాం, హరిప్రసాద్, కమలాదేవి, పద్యారాణి, సాయిప్రసాద్, సమంత, సైదులాసాహెబ్, సౌజన్య పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి



జిల్లాస్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

వర్ధన్నపేట, సెప్టెంబర్ 30 : విద్యార్థులు కేవలం చదువుల్లోనే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలని ఎంపీపీ అన్నమనేని అప్పారావు సూచించారు. మండల కేంద్రంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి క్రీడోత్సవాలను జడ్పీటీసీ మార్గం భిక్షపతితో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు విద్యార్థులను కేవలం చదువు పరంగానే వత్తిడి పెంచకుండా క్రీడా రంగంలో కూడా ప్రోత్సహించాలని సూచించారు. దీంతో విద్యార్థులకు మానసిక, శారీరకమైన ప్రశాంతత కూడా ఏర్పడి ఆరోగ్యంగా తయారవుతారన్నారు. అంతేకాక క్రీడల్లో విద్యార్థులు రాణిస్తే మానసిక స్థైర్యం పెరిగి ఎంచుకున్న రంగంలో కూడా ఎంతో పురోగతి సాధిస్తారని ఆయన వివిరంచారు. అందుకనే సీఎం కేసీఆర్ పాఠశాలల్లో క్రీడా మైదానాలను కూడా ఏర్పాటు చేయడంతో పాటుగా క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నారని ఎంపీపీ అన్నారు. జిల్లా స్థాయి క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు, విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రంగయ్య, ఆయా పాఠశాలల పీఈటీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభం

ఆత్మకూరు, సెప్టెంబర్ 30 : మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో ఆదివారం ఉదయం 8 గంటలకు నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభోత్సవం, రూ. 2 కోట్ల 5 లక్షలతో పోలారం రోడ్డు పనులకు శంకుస్థాపన, ఉదయం 9 గంటలకు ఒగ్గోనిపల్లిలో రూ. కోటి 50 లక్షలతో చౌళ్లపల్లి నుంచి ఒగ్గోని పల్లి వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బీ కుమారస్వామి శనివారం తెలిపారు. కాగా, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, మార్కెట్ చైర్మన్లు, రైతు బంధు కన్వీనర్లు, బీఆర్ఎస్ నాయకులు హాజరుకావాలన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



వర్ధన్నన్నపేట మండల సభలో సమస్యలను చర్చిస్తున్న ఎంపీపీ

వర్ధన్నపేట, సెప్టెంబర్ 30 : మండల సర్వసభ్య సమావేశంలో శనివారం సాధాసీదాగా సాగింది. ఎంపీపీ అన్నమనేని అప్పారావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు మండల సభను నిర్వహించారు. ముందుగా ప్రాథమిక విద్యశాఖ విభాగం నుంచి ప్రారంభించి, శాఖల వారీగా అధికారులతో ప్రజాప్రతినిధులు సమీక్షించారు. గ్రామాల వారీగా ప్రజాప్రతినిధులు వారి సమస్యలను సభ అధ్యక్షుడు, ఎంపీపీ అప్పారావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన అధికారులను నిలదీశారు. గతంలో సభలో చర్చించిన సమస్యలు ఏ మేరకు పరిష్కారమయ్యాయనే విషయాన్ని కూడా సభలో చర్చించిన అనంతరం కొత్త సమస్యలపై చర్చించారు. ప్రధానంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభలో సభ్యులు చర్చించి, పరిష్కరించాలని కోరారు. దానికి స్పందించిన ఎంపీపీ వెంటనే గ్రామాలకు వెళ్లి సమస్యను పరిశీలించడంతో పాటుగా అక్కడిక్కడే పరిష్కరించాలని సూచించారు. ఏమైనా పెద్ద సమస్యలు ఉంటే ఎమ్మెల్యే అరూరి రమేశ్ సహకారంతో పూర్తిస్థాయిలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల సభలో సభ్యులు అనేక సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గతంలో చర్చించిన అనేక సమస్యలను కూడా ఎమ్మెల్యే రమేశ్ సహకారంతో పరిష్కరించినట్లు చెప్పారు. సభ్యులు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కరించినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటుగా వ్యక్తిగతంగా కూడా ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. ఈ సభలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రసం పీల్చే పురుగులపై జాగ్రతలు తీసుకోవాలి

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30 : పత్తి, కంది, అంతరపంటల్లో రసం పీల్చే పురుగులపై రైతులు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ కళాశాల అధ్యాపకుడు ఎన్ హేమశరత్ చంద్ర సూచించారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ వ్యవసాయ అధ్యాపకుల బృందం తమ దత్తత గ్రామం కొత్తపేటలోని వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలంలో ప్రోత్సహించిన పత్తి, కంది అంతరపంట పరిస్థితిని తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ప్రస్తుతం పత్తి పంట కాయ ఏర్పడే స్థాయికి చేరుకుందన్నారు. ఈ పంటలో రసం పీల్చే పురుగులైన పచ్చదోమ, తామర పురుగు వ్యాప్తి చేసే తలమాడు వైరస్ లక్షణాలను గుర్తించినట్లు తెలిపారు. రైతులు తమ పొలంలో నీలిరంగు జిగురు అట్టలను ప్రతి



వాడిపోయిన పత్తి ఆకు

ఎకరాకు 4 నుంచి 5 వరకు ఉంచాలని తెలిపారు. అలాగే వయ్యారి భామ, తుతురు టెండ వంటి కలుపు మొక్కలను లేకుండా చూసుకోవాలని తెలిపారు.

## గౌడ గర్జనను విజయవంతం చేయాలి

ఆత్మకూరు, సెప్టెంబర్ 30 : హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్ లో అక్టోబర్1న, నిర్వహించనున్న గౌడ గర్జన సభను జయప్రదం చేయాలని గోప మండలాధ్యక్షుడు పొగాకుల సంతోశ్ పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో సంతోష్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి గౌడ్ కులస్తులు హాజరై, గౌడ గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పడాల భాస్కర్, మండల నాయకులు సతీశ్, హేమంత్, అఖిల్, కృష్ణమూర్తి, అనిల్, విక్రమ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దామెర, సెప్టెంబర్ 30 : మండలంలోని ఓగులాపురానికి చెందిన మండల రెడ్డి సంఘం సభ్యుల పీ శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి శనివారం రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు కేతిపల్లి శ్రీధర్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా నాయకులు మన్నెం ఇంద్రారెడ్డి, మన్నెం రఘుపతిరెడ్డి, పలకల రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు దళితబంధుపై సమీక్ష ..

దామెర, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళితబంధు పథకంపై నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం ఎంపీడీవో కాసర్ల రవీందర్ శనివారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరవుతారని, అలాగె కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య పాల్గొంటారన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## కొత్త రుణాలు పొందాలి

**వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ**

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30 : రుణమాఫీ పొందిన తమ బకాయి వడ్డీలు చెల్లించి కొత్త రుణాలు పొందాలని వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ సూచించారు. శనివారం పైడిపల్లిలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వరంగల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ హరికృష్ణతో పాటు కార్పొరేటర్ జన్ను షీభారాణి మాట్లాడుతూ రైతులు తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అన్నారు. రైతులు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. గత 6 నెలల కార్యవర్గ సమావేశాలను, జమ ఖర్చులను అమోదించారు. రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకుగాను సాధారణ రుణ పట్టికను తయారు చేసి బ్యాంక్ అధికారుల ద్వారా మంజూరు చేయించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. సహకార సంఘం హనుమకొండ జిల్లా నుంచి పూర్తిగా వరంగల్ జిల్లాకు మారి వరంగల్ సహకార సంఘంగా



మాట్లాడుతున్న ఈట్యాల హరికృష్ణ

ఏర్పడినందుకు సభ్యులు నూతన బైలాను తయారు చేసేందుకు ఏకగ్రీవంగా ఆమోదించారు. రాబోయే రోజుల్లో సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు రైతులకు మరిన్ని ప్రయోజనాలు చేకూరేందుకు సంఘంను జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ యందు విలీనం చేయుటకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కంకాల సదానందం, డైరెక్టర్లు నెరెళ్ల రాజు, లింగం కోటిలింగం, నాగవరపు విజయ సుధాకర్, పులిచేరి సారంగపాణి, జన్ను స్వామిదాస్, ఎల్లంశెట్టి వంశీ, జూలురి శ్రీనివాస్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ శ్రీనివాస్, సీఈవో జాన్ దామోదర్, గుమాస్తాలు కే శ్రీకాంత్, ఎస్ భారత్ పాల్గొన్నారు.

## నందనం సొసైటీ అభివృద్ధికి కృషి

**డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు**

ఐనవోలు, సెప్టెంబర్ 30 : పారదర్శంగా జవాబుదారితనంగా ఉంటూ నందనం సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. శనివారం మండలంలోని నందనం రైతు సేవా సహకార సంఘం లిమిటేడ్ 50వ మహాజన సభకు ఆయన హాజరై మాట్లాడారు. ముందుగా 2022–2023 ఆర్థిక సంవత్సర సొసైటీ ఆర్థిక పరమైన లావాదేవీల ఆడిట్ నివేదికను పరిశీలించారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్మా ణం చేపట్టిన ఫంక్షన్‌హాల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. సొసైటీ పాలవర్గ బాధ్యతలు స్వీరించే సమయానికి సొసైటీ సీ గ్రేడ్‌లో ఉంది. తర్వాత బీ గ్రేడ్, ఇప్పుడు ఏ గ్రేడ్ వచ్చిందని తెలిపారు. ఏ గ్రేడ్ వచ్చేందుకు సహకరించి, పాలవర్గ సభ్యులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు, సర్పంచ్ యాకర మంజుల, సీఈవో కొతి సంపత్, సొసైటీ డైరెక్టర్లు వడిచర్ల శ్రీనివాస్, బొమ్మినేని బుచ్చిరెడ్డి, పల్లకొండ సమ్మయ్య, చింత బాబు, బిర్రు పద్మ, కళికోట ఎలేంద్ర, రామచంద్రం, మారెపల్లి యేశోబు, చిరంజీవి, రాజారపు కుమార్, సంపత్‌రావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, దేవదాసు, నరేశ్, సత్యం పాల్గొన్నారు.

## రేపు హసన్‌పర్తి ఎంపీడీవో కార్యాలయంలో రక్తదాన శిబిరం

హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని హసన్‌పర్తి ఎంపీడీవో కార్యాలయంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే అరూరి రమేశ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.